పరాశరముని విరచిత

# కృషి పరాశరము

(వ్యవసాయ విషయక జ్యోతిష గ్రంథము)



అనుబంధము :

గర్గముని విరచిత

## గర్గమనోరమ

జ్యోతిషవిశారద - వాస్తు సమ్రాట్

డా॥ ముదుండి విశ్వనాథరాజు

# విషయసూచిక


1. కృషి మహత్వము 1
2. రాజానయనము 2
3. మేఘానయనము 4
4. జలాఢక నిర్ణయము 5
5. పౌషవృష్టి జ్ఞానము 5
6. మాఘవృష్టి జ్ఞనము 7
7. ఫాల్గుణవృష్టి జ్ఞానము 8
8. చైత్రవృష్టి జ్ఞానము 8
9 వైశాఖవృష్టి జ్ఞానము 9
10. జ్యేష్ఠవృష్టి జ్ఞానము 10
11. ఆషాఢవృష్టి జ్ఞానము 11
12. శ్రావణవృష్టి జ్ఞానము 11
13. సద్యోవృష్టి జ్ఞానము 12
14. గ్రహసంచారే వృష్టిజ్ఞానము 13
15. అనావృష్టి లక్షణము 13
16. కృష్యవేక్షణము 14
17. వాహన విధానము 15
18. గోపర్వ కథనము 17
19. గోయాత్రా ప్రవేశము 17
20. గోమయ కూటోద్ధారము 18
21. హలసామగ్రి కథనము 18
22. హలప్రసారణము 20
23. భీజ స్థాపనవిధి 24
24. భీజవపన విధి 26
25. మయికా దానము 28
26. రోపణవిధి 28
27. ధాన్య కుట్టన విధి 28
28. ధాన్య నిస్తృతీ కరణము 29
29. భాద్రజల మోక్షణము 30
30. ధాన్యవ్యాధి ఖండన మంత్రము 30
31. జల రక్షణము 31
32. మార్గేముష్టి గ్రహణము 32
33. మార్గమేధిరోపణము 33
34. ఆఢక లక్షణము 36
35. ధాన్యస్థాపనము 37
36. అనుబంధము 38

గర్గమనోరమ (ప్రశ్నశాస్త్రము)



# కృషిపరాశరము

## 1. కృషి మహత్వము

**ప్రజాపతిం నమస్కృత్య కృషికర్మ వివేచనమ్**
**కృషకాణాం హితార్థయ బ్రూతే ఋషిపరాశర: 1**

పరాశరఋషి ప్రజాపతియైన బ్రహ్మకు నమస్కరించి వ్యసాయదారులకు పయోగ పడు కృషికర్మ విశేషములను తెలియజేయుచున్నాడు.

**చతుర్వేదాన్తగో (చతుర్వేదోఽపి) విప్ర: శాస్త్రవాదీ విచక్షణ:**
**అలక్ష్మ్యా గృహ్యతే (యుజ్యతే) సోఽపి ప్రార్థనాలాఘవాన్విత: 2**

నాలుగు వేదములను చదివినవాడు,శాస్త్రములు తెలిసినవాడు,మేధావియైన బ్రాహ్మణుడు కూడ కృషికర్మ (వ్యవసాయము చేయుట)ను తెలియకున్న దరిద్రము ననుభవించును.

**ఏకయా చ పున: కృష్యా ప్రార్థకో నైవ జాయతే**
**కృష్యన్వితో హి లోకేఽస్మిన్ భూయాదేకశ్చ భూపతి: 3**

వ్యవసాయము చేయువ్యక్తి ఎవరి ముందు చేయి చాచవలసిన అవసర ముండదు. లోకములో వ్యవసాయము చేయువ్యక్తి రాజుతో సమానమైనవాడు.

**సువర్ణరౌప్య (రూప్య) మాణిక్యవసనైరపి పూరితా:**
**తథాపి ప్రార్థయన్త్యేవ కృషకాన్ భక్తతృష్ణయా 4**

బంగారము,వెండి,రత్నములు,వస్త్రములు పరిపూర్ణముగానున్నప్పటికి ఖాద్య పదార్థముల కొరకు ప్రజలు వ్యవసాయదారులనాశ్రయించెదరు.

**కణ్ఠే కర్ణే చ హస్తే చ సువర్ణం విద్యతే యది**
**ఉపవాసస్తథాపి స్యాదన్నాభావేన దేహినామ్ 5**

శరీరములోని మెడ,కంఠము,చెవి,హస్తములకు బంగారు ఆభరణములు ధరించి నప్పటికి తినుటకు అన్నము లేని యెడల ఉపవాసము చేయవలసిన పరిస్థితి ఏర్పడును.బంగారు ఆభరణములు లేకున్న వ్యక్తి జీవనము చేయ వచ్చును. కాని భోజనము చేయకుండ జీవించలేడు.

**అన్నం ప్రాణా బలం చాన్నమన్నం సర్వార్థసాధనమ్ (సాధకం)**
**దేవాసుర మనుష్యాశ్చ సర్వే చాన్నోపజీవిన: 6**

అన్నమే ప్రాణము. అన్నమేబలము. అన్నికార్యములు చేయుటకు సాధనమైనది అన్నము. దేవతలు, రాక్షసులు, మనుష్యులందరు అన్నముతోనే జీవించెదరు.

**అన్నం హి ధాన్యసంజాతం ధాన్యం కృష్యావినా న చ**
**తస్మాత్ సర్వం పరిత్యజ్య కృషిం యత్నేనకారయేత్ 7**

ధాన్యమునుండి అన్నము తయారగును. ధాన్యము వ్యవసాయము చేయకున్న ఉత్పన్నము కాదు. అందువలన అన్నింటిని వదిలి కృషి (వ్యవసాయము) తప్పక చేయవలెను.

**కృషిర్ధన్యా కృషిర్మేధ్యా జన్తూనాం జీవనం కృషి:**
**హింసాది దోషయుక్తోఽ పి ముచ్యతేఽ తిథి పూజనాత్ 8**

వ్యవసాయము చేసిన వ్యక్తి ధన్యుడగును. కృషికర్మ పవిత్రమైనది. కృషికర్మ హింసతో కూడినదైనప్పటికి అన్నము ద్వారా అతిథులను ఆదరించుట వలన కృషికి సంబంధించిన హింసాదోషము తొలగిపోవును.

**తేనార్చితం జగత్ సర్వమతిథిర్యేన పూజిత:**
**అర్చితాస్తేన దేవాశ్చ స ఏవ పురుషోత్తమ: 9**

అతిథిని పూజించినవారు, సంపూర్ణ జగత్తును పూజించిన వారగుదురు. దేవతలకు పూజచేసినప్పటికి అతిథిపూజ చేసిన వ్యక్తి పురుషోత్తముడగును.

**వృష్టిమూలా కృషి: సర్వా వృష్టిమూలం (కృషిమూల) చ జీవనమ్**
**తస్మాదాదౌ ప్రయత్నేన వృష్టిజ్ఞానం సమాచరేత్ 10**

అన్నివిధములైన వ్యవసాయమునకు వర్షము మూలమైనది. అందువలన మొట్ట మొదట వర్షము పొందు విధానమును తెలిసికొనవలెను.

**అతో వత్సరరాజానం మన్త్రిణం మేఘమేవ చ**
**ఆఢకం సలిలస్యాపి వృష్టిజ్ఞానాయ శోధయేత్ 11**

అందు వలన వర్షమునకు రాజు,మంత్రి,మేఘము జలము, ఆఢకము (ధాన్యపు కొలత)మున్నగు వాటిని తెలిసికొనుటకు ప్రయత్నించవలెను.

## 2. రాజానయనము

**వర్షపురాజు జ్ఞానము :**

**శాకం (శాకంతు) త్రిగుణితం కృత్వా ద్వియుతం మునినా హరేత్**
**భాగశిష్టో నృపోజ్ఞేయో నృపాన్మన్త్రీ చతుర్థక: 12**

శక సంవత్సరమును మూడుతో గుణించగా వచ్చిన అంకమునకు 2 కలిపి ఏడుతో భాగించవలెను. వచ్చిన శేషము ఆవర్షమునకు రాజగును. రోజులో నాల్గవ భాగము మంత్రి యగును.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Krushi+Parasaramu**

* * *